
# కనిపించని కల్పన



రేడియోలో శాస్త్రీయ సంగీతం మధుర మధురంగా వినవస్తోంది.

రాత్రి తొమ్మిది అయింది. పద్మ, ఆమె భర్త శంకరం, ఆమె తమ్ముడు రఘు అప్పుడే భోజనాలు పూర్తిచేసి కబుర్లు చెప్పుకుంటూ రేడియో వింటున్నారు. ఆ గది వీధి వరండా వేపు ఉండటంవల్ల కాంపౌండులోని రకరకాల పూలచెట్ల మీదుగా కిటికీ లోంచి దూరి వచ్చే యామినీ మందానిలం వాళ్లను ఆత్మీయుని పలకరింపులా స్పృశిస్తోంది.

ఇంతలో పక్క వాటాలోంచి ఓ లలితమైన, సన్నని గొంతుక పద్మను ప్రశ్నించింది, "ఎవరు వదినా, మీ ఇంటికి వచ్చిన చుట్టాలు?" అని.

"మా తమ్ముడు" అని సమాధానం చెప్పింది పద్మ.

"అందుకే గాబోలు సాయంత్రంనించీ మమ్మల్ని అందర్నీ పూర్తిగా మరిచిపోయినట్టున్నావు!" అంది ఆ గొంతుక మళ్లీ.

నిజమే. తమ్ముడి రాక పద్మకు ఎంతైనా సంతోషంగా ఉంది. రఘు ఆ రోజు సాయంకాలం రైలులో వచ్చాడు. అతను హైదరాబాదులో మెడిసిన్ చదువుతున్నాడు. పద్మ పెళ్లి అయి రెండేళ్లు కావస్తున్నా అతడు ఇప్పటిదాకా అక్కయ్య ఇంటికి రానేలేదు. తమ్ముని పద్మ పదేపదే జాబులు వ్రాయగా వ్రాయగా, ఎలాగో ఈనాటికి తీరిక చేసుకుని వచ్చాడు.

"ఎవర్ని మరిచిపోయినా ఫరవాలేదు గాని వదినా, మా అన్నయ్యను మాత్రం ఓ కంట గమనించుకో. తమ్ముడి ధ్యాసలో పడి ఆయన్నికూడా మరిచిపోయేవు" అంది పక్కవాటా గొంతుక.

"ఒకవేళ మరిచిపోయినా, అంతలోపు చెల్లెలివి నువ్వున్నావుకదా ఆయన్ని గమనించేందుకు!" [illegible]

## రు. 8/- లకే




ఆధునిక డిజైన్లు, రంగులలో మిల్లు మిల్లి అందమైన చీరెలు ఒకటే రు. 8/-లు, 2 చీరెలు రు. 15/-లు, 3 చీరెలు రు. 21/-లు. పింక్స్ రు. 10/-లు, 2 చీరెలు రు. 19/-లు, 3 చీరెలు రు. 29/-లు. స్పెషల్ రు. 16/ 2 చీరెలు రు. 31/-లు, 3 చీరెలు రు. 45/-లు. ఏ రెండు, లేక ఎక్కువ చీరె లతో సైనను బ్లౌజు ముక్క, చెవిదిద్దులు (eartops) ఉచితం.

Ambica Saree Bhandar (PRW),
6815, Mandella Road, Delhi-7.

## 35 ఎం. ఎం. హోమ్ సినీ ప్రొజెక్టర్


మీ ఇంటిలోనే సినిమాచూచి ఆనందించండి. మీరు కోరిన చలన చిత్రములను సాధాగదులలో తెరమీద బ్యాటరీ లేక ఎలెక్ట్రిసిటీతో చూడవచ్చును. సినిమా హాలులో వలె పూర్తి స్టేజ చిత్రములు పటించుటు, నాట్య మాడుట చూడ వచ్చును. స్లయిడ్స్ కూడ ప్రదర్శింప వచ్చును. వెల:



రు. 22—50. వి.పి.పి.చార్జీలు రు. 4—50. 20 అడుగుల ఫిలిం ఉచితం. అదనపు ఫిలిం గజం 25 న.పై. స్పెషల్ తెర గుడ్డ రు. 4/—

JAPAN AGENCIES (WAPV-27)
Beat No. 13, Aligarh.

ప్రసిద్ధి చెందిన భారత్ వారి పేము కుర్చీలు ప్రతి ఇంటా, ఆఫీసులో తప్పక ఉండవలసిన



శ్రీ జయభారతం అండ్ కో., (రిజిస్టర్డ్) 32, ఆర్ . వి. రోడ్డు, మద్రాసు—14.

ముఖ్యమైన ఇన్ని టోన గోను చూచు పా కేసు లు కాననను

ఉచిత కేటలాగు కి

[illegible]


పద్మ నవ్వుతూ.

"అయితే అప్పయ్య అక్కడే ఉన్నాడా?"

"ఆహా! తిరిగ్గా కూచుని, పెళ్ళిలోగారు తను నట్టి తీసుకున్న పకాల్టాకు ఒకే పెట్టున అనందిస్తు న్నారు" అంది పద్మ రేడియో వింటూ, ధ్యాన సమాధిలో ఉన్న బుషీకిమల్లే దిండు కానుకుని కూచున్న శంకరాన్ని చూస్తూ.

"అప్పయ్యా!" అంది ఆ గొంతుక.

శంకరం పలికాడు.

"ఏంలేం లేదు. భోజనం చేశావా?"

"పాపం, మా అమ్మాయి ధ్యాసలో పడి మా అప్పయ్యకు భోజనమేనా పెట్టానో లేదోనని సందేహం వచ్చిందా?" అంది పద్మ.

"ఏమోనమ్మా, అంత పని చేసినా చెయ్యగలవు నువ్వు."

ఈ వ్యాఖ్యానానికి సమాధానంగా పద్మ ఈ సారు కొస్తంత గట్టిగానే నవ్వేసింది.

ఆ తరవాత మరేం మాటలు వినిపించలేదు. ఆ గొంతుక మాటాడడం మానెయ్యగానే, అప్పటిదాకా ముగ్ధమోహనంగా వినవస్తున్న సంగీతమేదో ఠక్కున ఆగిపోయినట్లనిపించింది రఘుకు. 'ఎవరామె? ఎంత తియ్యగా, కమ్మగా, నాజూగ్గా ఉంది ఆ కంఠం!'

అతడు కుతూహలం ఆపుకోలేక, "ఎవరక్కయ్యా, ఈ మరదలు?" అని అడిగాడు పద్మను. ఈ ప్రశ్నకు అర్థవంతమైన సమాధానమేదీ లేదు. ఒకవేళ ఉన్నా అది అతడికి తెలుసు. ఆ మరదలు పక్కవాటా వాళ్ళ అమ్మాయి అయి ఉంటుంది. పద్మ రెండేళ్ళనించీ ఇక్కడ ఉండటంవల్ల ఇద్దరికీ ఇలా ఒకరినొకరు వదినా మరదళ్ళ వరసలో పరిహాసాలాడుకునేటంత స్నేహం ఏర్పడి ఉంటుంది. కాని, ఇంకా ఏమేమో తెలుసుకోవా లని ఉంది అతడికి. ఆ కంఠస్వరం వింటున్నంతసేపూ అతడికి మరో ప్రపంచంలో ఉన్నట్టుయి, ఆ కంఠస్వరం గలాకు వ్యక్తి మరెంత మనోహరంగా ఉంటుందో అనిపించింది.

"అదా? పక్కింటివాళ్ళ అమ్మాయిలే!" అంది పద్మ.

నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు అతడికి. ఇంతటి గొప్ప విషయం ఈవిడే చెప్పాలా ఏమిటి? ఆ కంఠాన్ని బట్టీ, అది వినవస్తున్న వేపునుబట్టీ ఆమాత్రం తను ఊహించుకోగలడు. కాని, తన కింకా వివరాలు కావాలి.

అతడి ఆసక్తిని పద్మ గుర్తించినట్టు లేదు. ఆమె మౌనంగా ఉంది. అక్కయ్య కనీసం ఆ పక్కింటి వనిత పేరైనా చెబుతుందని ఆశించిన రఘుకు ఎంతో నిరుత్సాహంగా ఉంది.

'ఆ అమ్మాయి ఇప్పుడేం చేస్తోంటుంది? నిద్ర పోతూంటుందేమో బహుశా. ఛ, ఇదే ఈ ఆడవాళ్ళతో వచ్చిన చిక్కు. తొమ్మిదిన్నరైనా కాకముందే నిద్రేమిటి? పక్కింట్లో రేడియో ఉన్నట్టు లేదు. పోనీ, ఆ అమ్మాయి కాసేపు ఇక్కడికి వచ్చి అక్కయ్యతోబాటు రేడియో వినకూడదూ?'

పద్మ, శంకరం రేడియో వినటంలో నిమగ్నులై ఉన్నారు. రేడియోలో ఇంకా శాస్త్రీయ సంగీతం విన వస్తోంది. ఆ దక్షిణాది గాయకుడెవరో ఆలాపనలో, అప్పి తగ్గించి ఎంతో సహజంగా పాడుతున్నాడు. రఘుకు మాత్రం ఇంకా ఆ పక్కింటి అమ్మాయి గొంతుకే చెవుల్లో గింగురుమంటూంది.

"మొన్న శుక్రవారంనాడు రేడియోలో నీ సంగీతం విన్నామోయ్! చాలా బాగుంది" అన్నాడు శంకరం, ఉన్నట్టుండి ఏదో జ్ఞాపకం వచ్చినట్టుగా.

"థాంక్స్" అన్నాడు రఘు. రఘుకు సంగీతంలో మంచి ప్రవేశం ఉంది. గాయకుడుగా కొంచెం పేరున్న వాడు. తరుచుగా హైదరాబాదు రేడియోలో లలిత సంగీతం పాడుతూంటా డతడు.

"అవునురా! రేడియోలో ఇప్పటివరకూ వచ్చిన నీ ప్రోగ్రాము లన్నిటిలోకన్నా బాగా పాడావు మొన్న. ఆ రోజు కల్పన కూడా ఎంతో మెచ్చుకుంది నిన్ను" అంది పద్మ.

"కల్పన ఎవరు?"

"పక్కింటిఅమ్మాయి. ఇందాక నాతో మాట్లాడిలా, ఆ పిల్ల."

రఘు శరీరంలో విద్యుత్తు ప్రవహించింది. కల్పన! ఎంత అందమైన పేరు! కంఠస్వరంలో, పేరులో అంత సౌందర్యం ఉన్నప్పుడు, మనిషి మరెంత అందంగా ఉంటుందో!

ఆ అమ్మాయి తన్ని అంతగా మెచ్చుకుందన్నమాట!

"ఓహో, అలాగా" అన్నాడు పద్మకు జవాబుగా, తన ఉత్కంఠ పిలయినంతవరకు దాచిపెట్టుకుంటూ, ఆ పక్కింటి అమ్మాయితో తన కేం సంబంధం లేనట్టుగా.

"మొన్నొక్కటే కాదు. ప్రతిసారీ రేడియోలో నీ ప్రోగ్రామ్ వచ్చినప్పుడు కల్పన తప్పకుండా వచ్చి వింటుందిరా. విన్నప్పుడల్లా నిన్ను మెచ్చుకుంటూనే ఉంటుంది ఆ పిల్ల. ఆ మధ్యన ఓ సారు అంది కదా— తెలుగు దేశంలో చాలా బాగా పాడే కొద్దిమందిలో ఒకడి వట నువ్వు!" అంది పద్మ నవ్వుతూ.

ఆ మాటలకు రఘు ఉబ్బి తబ్బిబ్బయి తనుకూడా నవ్వుతూంటే శంకరం అందుకుని, "ఇంకేం, కాల రెత్తు హోయ్! ఓ అపరిచితురాలైన అమ్మాయినించి అలాంటి ప్రశంసా వాక్యం ఎంత మందికి లభించేను కనక!" అన్నాడు.

నిజమే అనిపించింది రఘుకు. తనను పరోక్షంగానే అంతగా మెచ్చుకునే ఆ అమ్మాయినిగురించి ఎంత తెలుసుకున్నా చాలదనిపించింది. కాని పద్మ ఆ తరవాత ఏమీ చెప్పలేదు. అతడిక ఉండబట్టలేక, "ఆ అమ్మాయి ఏమైనా చదువుకుందా?" అని అడిగాడు.

"బి. ఎ. చదివింది" అంది పద్మ.

"ఆ అమ్మాయి ఏమన్నా పాడుతుందా?"

"ఊహూఁ. దాని గొంతు బాగుండదు."

రఘుకు ఆశ్చర్యం వేసింది, మాటలో అంత తియ్యగా వినిపించిన ఆ కంఠం పాటలో ఎందుకు బాగుండక పోయిందా అని. కొంత నిరుత్సాహంకూడా కలిగింది. అతడు కల్పన అన్న పేరు విన్నప్పటినించీ ఇప్పటిదాకా గాఢోద్వేగంతో ఆ అమ్మాయిని చిత్రించుకుంటున్నాడు. తను మెడికల్ కాలేజీలో చదివేటప్పుడు, హైదరాబాదులో సాయంకాలాలలో తనకు కనిపించే ప్రతి అమ్మాయిలోని ఆకర్షణీ, అందాల్నీ, అర్హతల్నీ ఒక చోట కుప్పపోసి, దానికి కల్పన అని పేరు పెట్టుకున్నాడు. ఆ కల్పన పరి పూర్ణత నందుకున్న ఒక సజీవ సుందరి. ఏ చిత్రకారుడో

మనిషికి బాల్యావస్థ నరకసదృశం అంటారు మనస్తత్వ శాస్త్రజ్ఞులు. మనసు వికసించే దశ అది. తెలుసుకోవడానికి తపించి తెలియని బాధకు లోనయ్యే స్థితి అది. అంధకారంలోనుంచి వెలుగులోనికి రావడానికి తీవ్రంగా శ్రమించే దశ అది. ఇంతయినా మనిషి అత్యధికంగా ఆనందించే వయసుకూడా అదే. చూడకుండానే, తెలుసుకోకుండానే ఊహాప్రపంచంలో విహరించే సుందరిని ప్రేమించడంలో ఎంత ఆనందం ఉందో ఎలా చెప్పడం?

---

శిల్పకారుడో ఒక జీవితకాలం అంతా వెచ్చించి నిర్మించిన అపూర్వ కళామూర్తి. అమెలో ఏ లోపమూ ఉండటానికి వీల్లేదు! అలాంటిది, ఇప్పుడా అమ్మాయి కంఠం బాగుండదన్నమాట వినవలసివచ్చినందుకు అతడికి కాస్త బాధ కలిగిన మాట వాస్తవం. 'అయినా ఈ లోపం ఏమంత విచారించదగ్గది కాదుకదా!' అనుకుని సరిపెట్టుకున్నాడు.

"ఆ అమ్మాయి గొంతు బాగుండక పోవటంవల్ల మిగతావాళ్ళు ఎలా పాడినా ఆవిడికి బాగుంటుంది గాబోలు! లేకపోతే ఆవిడ నా పాట అంతగా మెచ్చుకోవట మేమిటి, ఇంకెవరూ గాయకు లనబడేవాళ్ళు లేనట్టు!" అన్నాడు.

"లేరని కాదు. అదంతా ఒక్కొక్కరి అభిరుచుల్ని బట్టి ఉంటుంది. దానికి నీ పాటంటే ఇష్టం. ఎంత ఇష్టమో చెప్పలేను. ఇప్పుడు నువ్వు వచ్చావని తెలిసింది కదూ, ఇక పరిగెత్తుకు వస్తుంది, నిన్ను చూడ్డానికి. అది ఎప్పుడూ నిన్నుగురించి అడుగుతూనే ఉంటుంది."

"ఏమని?"

"మీ తమ్ముడెలా ఉంటాడు వదినా? అని."

"అందుకు నువ్వేమన్నావు?"

"రానీ చూద్దువుగాని అన్నాను."

రఘు హృదయమందిరం చుట్టూ మలయమారుతం వీచినట్టయింది. 'కల్పన అనే ఒక అపరిచితురాలు, అసమాన సౌందర్యవతి తన సంగీతంచేత ఆకర్షించబడి తన్ని చూడాలనుకుంటూందన్న మాట! మరి అక్కయ్య కాపరానికి వచ్చాక ఈ రెండేళ్ళలోనూ తను ఇక్కడికి రాకనే పోయె! ఇంతకాలం ఆ అమ్మాయిని అలా ఎదురు తెన్నులు చూచేటట్టు చెయ్యటం తనకు ఎంత మాత్రం క్షమార్హం కాదు. పాపం, ఆ అమ్మాయి ఎంత ఆత్రత పడిపోతూందో!'

ఇలా అపరిచితుడైన ఓ యువకుణ్ణి చూడాలని తహతహలాడిపోయే యువతుల్లో ఆ యువకునికి సంబంధించిన ఏవో తియ్యని ఊహాలుంటాయని అమధ్య కొన్ని 'సైకాలజీ' పుస్తకాల్లో చదివాడు తను.

ఆ రాత్రి చాలా పొద్దు పోయేంతవరకూ అతడికి నిద్ర పట్టలేదు. మనస్సంతా కల్పన నిండిపోయింది. 'తను వచ్చినట్టు కల్పన కింకా తెలిసి ఉండదు. ఇందాకా ఆ అమ్మాయితో మాట్లాడేటప్పుడు "మా తమ్ముడు వచ్చా"డని చెప్పింది అక్కయ్య. ఆ చెప్పటం ఏమంత స్పష్టంగా లేదు. ఏ తమ్ముడు వచ్చాడనుకోగలదు కల్పన? అలా కాకుండా ఆ వచ్చింది మరెవరో కాదనీ, తన అభిమాన గాయకుడూ, ఆరాధ్యదైవమూ అయిన రఘూయే నని తెలిస్తే ఎంత సంబరపడిపోతుందో కల్పన! తెలియగానే బ్రహ్మానందంతో ఎగిరి గంతులు వేసి తన్ని చూడ్డానికి వస్తుంది. వచ్చి . . . వచ్చి . . .'

సగం రాత్రి దాటాక నిద్ర పట్టింది అతడికి. నిద్రలో కల. కలలో కల్పన నవ్వుతూ, అటల జిలుగు వెలుగులు నింపుతూ కనిపించింది. అత డామెను ఎంత రించాడు. దగ్గరికి వెళ్ళి, "నిన్ను ప్రేమిస్తున్నా" నన్నాడు. సమాధానంకోసం ఎదురు చూడకుండానే చేతుల్లోకి తీసుకుని గుండెలకు అదుముకున్నాడు.

మరునాడు పొద్దున అతడు కాఫీ టిపినూ పూర్తిచేసి, తన సూట్‌కేసు తీసి, అందులో తెచ్చుకున్న బట్టలు అన్ని లేనట్టైనా ప్రయాణంలో నలిగిపోయాయేమోనని చూసుకుంటున్నాడు. ఇంతలో అక్కడికి పద్మ వచ్చి, "నీ దగ్గిర పుస్తకాలేమైనా ఉన్నాయిరా?" అంది.

వచ్చేటప్పుడు రైలులో చదవటం కోసమని కొన్న బుచ్చిబాబు కథల పుస్తకం తీసి ఇస్తూ, "ఎవరికి?" అని అడిగాడు.

"కల్పనకు."

రాత్రి అంతా కల్పనను గురించే పలవరింతలు పెలుకుతూ ఉండటంవల్ల, ఇప్పుడు కల్పన అని వినగానే అతడి హృదయ వీణాతంత్రుల్ని ఎవరో సున్నితంగా మీటినట్టయింది.

"ఊహూఁ. . . ." అన్నాడు.

"దానికి మహా పుస్తకాల పిచ్చి. సైగా అది మొన్నటినించీ వాకిట ఉంది. రేపు స్నానం. ప్రతి నెలా అది వాకిట ఉన్నప్పుడల్లా దానికి పుస్తకాలు సప్లయి చెయ్యలేక తల ప్రాణం తోకకు వస్తూంటుంది నాకు" అంది పద్మ నవ్వుతూ.

అతడుకూడా నవ్వాడు.

"రేపు దాన్ని ఎవడు పెళ్ళి చేసుకుంటాడో గాని, వాడి సంపాదన అంతా దాని పుస్తకాలకే సరిపోతుంది" అంది పద్మ, ఈసారి గట్టిగా. ఆమె ఎవరికి వినపడాలని అంత గట్టిగా అంటున్నదో అర్థంకాక అతడు ఆశ్చర్యపడుతూంటే, ఇంతలో వాకిట వరాండాలో ఎవరిదో నీడ కదిలినట్టయింది. పద్మ గడప దగ్గిర తలుపు నానుకుని నిల్చుని వాకిట వరాండాలోకి చూస్తూ నవ్వుతూంది.

"ఎవరక్కడ?" అన్నా డతడు.

"కల్పన."

అతడి గుండెలు కొట్టుకున్నాయి. కల్పన — తన్ని మెచ్చుకునే కల్పన. తను చూడాలని తపించిపోతున్న కల్పన . . . ఎలా ఉంటుందో!

"లోపలికి రావే" అంది పద్మ, అతడికి కనపడకుండా వరాండాలో గోడ చాటున నిలబడిఉన్న కల్పనతో.

కాని, కల్పన లోపలికి రాలేదు. ఆమె గాజుల ఘలంఘల ధ్వనిమాత్రం మనస్సుకు గిలిగింతలు పెడుతూ వినవస్తూంది.

పద్మ బయటికి వెళ్ళి, అత డిచ్చిన కథల పుస్తకం కల్పన కిచ్చి తిరిగి లోపలికి వచ్చింది. "దానికి నిన్ను చూడాలంటే సిగ్గుగా ఉందిట. రేపు స్నానం అయ్యాక వస్తానంది."

ఈ సమాధానం అతడికి కాస్త నిరాశ కలిగించినా,

---

పణతుల రామచంద్రయ్య


మీకు మీరు సెరుపఒడండి—
దేశానికి తోడ్పడండి!

సంతాన నిగ్రహాన్ని అంపరచుకోనండి.

6

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

మేహ పోడలు

మీరు అన్ని రకముల మందులు వాడి ఆశాభంగం పొందియుంటే నూతనంగా కనిపెట్టబడిన మా ఆయుర్వేద ఔషధంవల్ల దాన్ని తొలగించుకోనండి. ప్రచారం కోసం 1000 మంది రోగులకు ఒక మందు బుడ్డి ఉచితంగా యివ్వబడుతుంది.

KRISHNA CHANDRA VAIDYA
(A.V.) P.O. Katrisari (Gaya)

ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.

TOTAL HEALTH
Azad Market (A.P.V.)
Delhi-6.

నెలకు రు. 500 లు సంపాదించండి

రు. 110/— ల ఖరీదగు మా నేషనల్ ట్రాన్సిస్టర్ అమ్మకములను పెంపొందించుట ద్వారా నెలకు రు. 500/—లు సంపాదించండి. నిబంధనలకు, శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి.

JAGEE & CO., (WAP)
Post Box 1115, Delhi-6.



శుభవార్త

మొండివ్యాధులకు కడుపు నొప్పి, తల నొప్పి, చర్మ వ్యాధులు, పండ్ల వ్యాధులకు ప్రత్యేక చికిత్స. నాడి పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ప్రతి జిల్లా ముఖ్య కేంద్రాలలో మా నాడీ పరీక్షకులతో సలహాలు. మీ జిల్లా తేదీ కొరకు వ్రాయండి.

రాపూన్ హోడప్స్

ఖైరతాబాద్, హైదరాబాద్—4 (H.O.)

—SWASTIK



ప్రధానమంత్రి కరువు సహాయక నిధికి విరాళమివ్వండి

తపాలా, రైల్వే, విమాన రవాణా ఖర్చులు చెల్లించనక్కర లేదు. ఆదాయపన్ను తగ్గింపు రియాయితీలు ఉంటాయి


అది అతణ్ణి పూర్తిగా కుంగదియ్యలేదు. సరికదా, ఇప్పటి దాకా అనుభవిస్తున్న ఒక రకమైన మనోవేదననుంచి కాస్త విశ్రాంతి కలిగించింది. పొద్దున్న లేచింది మొదలు అతడు కల్పనకోసం నిరీక్షిస్తున్నాడు. తన్ని అంతగా ప్రశంసించిన వ్యక్తి ఇంకా తన్ని చూడ్డానికి ఎందుకు రాలేదో ఊహించలేకపోతున్నాడు. ఇప్పుడు తెలిసింది అసలు కారణం. లేకపోతే తన్ని చూడకుండా ఉండ గలదా కల్పన?

ఆ సమయంలో అతడికి ఆడవాళ్ళకు అటువంటి శిక్ష విధించిన దేవుడిమీద అపరిమితమైన కోపం వచ్చింది.

'పోనీలే, ఇప్పుడుమాత్రం మించిపోయిం దేమిటి? తనకింకా కాలేజీకి రెండు రోజులు సెలవు ఉంది. ఇక్కడికి వచ్చేటప్పుడు తను వేసుకున్న ప్రోగ్రామ్ వేరు. అక్కయ్య ఇంట్లో మొక్కుబడి తీర్చుకున్నట్టుగా ఒక పూట ఉండి, ఆ ఒక్క రోజులోనూ విజయవాడలో చూడవలసిన ప్రదేశాలన్నీ చూసి తిరిగి మరునాడే హైదరాబాదుకు ప్రయాణం కట్టేద్దా మనుకున్నాడు. అలాగనిఅక్కయ్యకు జాబు వ్రాశాడుకూడా. కాని,ఇప్పుడా తొందర లేదు. ధ్యాస అంతా కల్పనమీదే ఉంది. సూర్య చంద్రులు గతులు తప్పినా సరే, రేపు కల్పన వచ్చి తీరుతుంది. రేపు పొద్దునే స్నానం కాగానే, తల తడి అయినా ఆర్చుకోకుండా, బారెడు పొడుగున పిరుదులమీదికి వేళ్ళాడే జడ వదులుగా ముడి వేసుకుని తనని చూడ్డానికి హడావిడిగా వస్తుంది కల్పన. వచ్చి తనతో మాట్లాడుతుంది. తనతో స్నేహం ఏర్పరుచుకుంటుంది. ఎలాంటి స్నేహం?

అత డా రోజంతా ఎలాగో ఉగ్గబట్టుకుని గడిపాడు.


మరునాడు ఉదయం తిరిగి కల్పన రాకకోసం నిరీక్షణ ప్రారంభించాడు. రేడియో పక్కనే కూచున్నాడు. అందులోంచి వచ్చే పాట ఒక్కటీ రుచించటం లేదు. పత్రిక చేతపట్టుకుని కూచున్నాడు. అందులోని ఒక్క వార్త కూడా బుర్ర కెక్కటం లేదు.

ఉన్నట్టుండి వాకిట తలుపు చప్పుడయింది. రఘు ఒళ్ళంతా కళ్ళు చేసుకుని అటువైపు చూశాడు. తలుపు తెరుచుకుని కూరగాయలమ్మే మనిషి లోపలికి వచ్చింది.

ఆపిల్లకు ఇరవై, ఇరవై రెండేళ్ళుంటాయి. పల్చగా, మిసమిసలాడే శరీరం. కట్టుకున్న చీరా, రవికా మాసి కలతో నిండిపోయి ఆమె యౌవనానికి తగినంత అచ్ఛాదనం కల్పించలేక పోతున్నాయి. ఆ పిల్ల కూరగాయల గంప దించిపెట్టి, చిరునవ్వుతో అతడివేపు చూస్తూంది.

అంతలో పద్మ అక్కడికి వచ్చి ఆ పిల్లను కసురుకుంది, "ఏమిటలా తినేసేట్టు చూస్తావు వాడివేపు?" అని. కూరగాయల పిల్ల సిగ్గు పడింది. పద్మ హడావిడిగా కూరగాయలు తీసుకుని ఆ పిల్లను పంపించి వేసింది.

అక్కయ్య వరస చూస్తే రఘుకు నవ్వు వచ్చింది. 'ఈ ఆడవాళ్ళు ఎంత అనుమానం మనుష్యులు! కాస్సేపు తనవేపు చూసినంత మాత్రాన ఆ కూరగాయల పిల్ల తనను లేవదీసుకు పోతుందేమోనని భయమా ఈవిడకి? ఇప్పుడో, మరి కాసేపటికో కల్పన వచ్చి తనతో మాట్లాడుతున్నప్పుడు కూడా ఈవిడ ఇలాగే కసురుకుంటే ఏం చెయ్యాలి? తను ప్రతిఘటిస్తాడు. తప్పదు మరి. ఈవిడ తనకు ఎంత అక్కయ్య అయినా, కల్పనతో




కాల్ కెమికో వారి

కేంథరిడిన్ హెయిర్ ఆయిల్

కేంథరాల్ (రిజిష్టర్డ్ ట్రేడ్‌మార్క్)

కేంథరాల్ కాల్ కెమికో వారి సువాసన కేంథరిడిన్ హెయిరాయిల్ వాడి మీ జుత్తు ఒత్తుగా నిగనిగలాడుతూ ఎదిగేలా చేసుకోండి.

కేంథరాల్ చుండ్రు పట్టనీయదు. కుదుళ్ళను దిట్టపరుస్తుంది. ఆలివ్ ఆయిల్, కేంథరిడిన్‌వంటి నూనె పదార్థాలు (వెజిటబుల్ ఆయిల్స్)న్నందున జుత్తు బాగా ఎదుగుతుంది.

కాల్ కెమికోవారి ప్రొడక్ట్

JWT CCK 29[illegible]

